

నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

ఆదివారం | 7 సెప్టెంబర్ 2025

పేజీలు 8






# ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి..

-నాగోతు రమేష్ నాయుడు కృషి అభినందనీయం

-బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకు ఘన స్వాగతం



**రాజంపేట, మేజర్ న్యూస్:**

ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలని, ప్రభుత్వాలు స్వీకరు కాదని ఇలాంటి చిన్న విషయం కూడా తెలియకుండా జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షం కోసం పాకులాడటం చూస్తుంటే నవ్వొస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. శనివారం రాజంపేటకు చెందిన బీజేపీ యువ నాయకులు నాగోతు రమేష్ నాయుడు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆయన అభినందనలు పెద్దఎత్తున కూటమి నాయకులతోపాటు మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కార్యకర్త నుండి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగోతు రమేష్ నాయుడు కృషి అభినందనీయమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా రాజంపేటకు విచ్చేసిన ఆయనకు కూటమి నాయకులు దారి పొడవునా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకుడిగా మన జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగిన గొప్ప నాయకుడు అన్నారు. మిగతా 2లో

-తప్పు చేసిన వారిని పరామర్శించేందుకే జగన్ యాత్రలు



# బొప్పాయి రైతులకు మద్దతు ధర కల్పిస్తాం

-బొప్పాయి ధర కిలో 8 రూపాయలకు తక్కువ కాకుండా చర్యలు తీసుకుంటాం

-మీడియా విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి, పెనగులూరు మండలాల్లో బొప్పాయి రైతులకు బొప్పాయి ధర కిలో 8 రూపాయలకు తక్కువ కాకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చావుకూరి వెల్లడించారు. శనివారం చిట్వేలి మండల తాసిల్దార్ కార్యాలయంలో బొప్పాయి ధర నిర్ధారణపై మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.

## గత నిర్ణయాలు

కిలోకు రు. 8/-ల ధర ఆగస్టు 1వ తేదీన రైల్వేకోడూరులో రైతులు, ట్రేడర్లు, దళారులను సమావేశపరిచి కోడూరు, ఓబులవారిపల్లె మండలాల్లో బొప్పాయి కిలోకు రూ. 8గా ధరను నిర్ణయించారు. ఆగస్టు 28వ తేదీ వరకు అదే ధర కొనసాగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ధరలు తగ్గకుండా ఉండేందుకు పోలీసు, రెవెన్యూ, హార్టికల్చర్ ఇతర ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. రైతులకు సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మూడు, నాలుగు క్రాప్ లలో కాయల సైజు తక్కువగా ఉండడం వల్ల తక్కువ రేటుకు విక్రయం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.

## ప్రస్తుతం పరిస్థితి

మిగతా 2లో

అందరం కలిసి రాజంపేటను

# అభివృద్ధి పథంలో నడుపుదాం..

-నాగోతు రమేష్ నాయుడుకి అభినందనలు తెలిపిన చమర్తి

-మంత్రి సత్యకుమార్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకి ఘన స్వాగతం పలికిన చమర్తి

2 లో

-కూటమిని మరింత బలవపేతం చేసేందుకు కృషి చేస్తాం,,,

-రాజంపేట బిజెపి యువ నాయకునికి అవకాశం ఇవ్వడం సంతోషకరం







## రాజంపేట రూరల్ సి.ఐ.సి సన్మానించి జనసేన నాయకులు

**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గంలో జరిగిన వినాయక చవితి నిమజ్జనలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను శాంతి భద్రతల మధ్య విజయవంతంగా జరగడానికి, ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర బంధోబస్తూ చేపట్టి భద్రతను కాపాడిన రాజంపేట సి ఐ రమణని కలసిన జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, దాసరి గడ్డ యువత సభ్యులు శాలువ కప్పి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ,శివ ప్రసాద్,కొట్టే హరి,తరుణ్,డాల,అభి జనసైనికులు పాల్గొన్నారు.

## బాలికలకు తల్లిదండ్రులే భరోసా ఇవ్వాలి




**పుల్లంపేట, మేజర్ న్యూస్** బాలికలకు తల్లిదండ్రులే భరోసా ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయలక్ష్మి తెలియజేశారు. శనివారం పుల్లంపేట మండల కేంద్రంలో అంగన్వాడి 1, 2 కేంద్రాలలో సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఋతుపరిశుభ్రతపై తల్లిదండ్రులకు, బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రత, రుతు పరిశుభ్రత, అలాగే బాలికలు ఎలాంటి దుస్తులు ధరించాలి, అలాగే రుతుస్రావం అయినప్పుడు ఎలా వ్యవహరించాలి, వినియోగించే పాడ్స్ ఏ విధంగా ఉపయోగించాలి, అలాగే ప్రతిరోజు స్నానం ఎలా చేయాలి, బాలికలు ఇలాంటి సమయంలో ఎలా వ్యవహరించాలని విషయంపై ఆమె తల్లిదండ్రులకు బాలికలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు రుతు స్రావం వలన ఇబ్బందులు ఉంటాయని, ఆ సమయంలో తల్లి బాలికకు విషయం తెలియజేసి , ఎలా వ్యవహరించాలో వివరించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్ నాగ లత, ఆశా వర్కర్లు, గర్భవతులు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాయి రైతులకు మద్దతు ధర కల్పిస్తాం





**(మొదటి పేజీ తరువాయి)**చిట్వేలి, పెనుగులూరు మండలాల్లో ఆలస్యంగా బొప్పాయి పంట వేయడం వల్ల కోడూరు, ఓబులవారిపల్లె ప్రాంతాలతో వున్న రేటు ప్రభావం చిట్వేలి, పెనుగులూరు మండలాలకు కూడా వ్యాపిస్తోందని పేర్కొన్నారు.

### దిగుబడి వివరాలు

చిట్వేలిలో మొత్తం బొప్పాయి దిగుబడి: 58,400 టన్నులు ఇప్పటికే విక్రయం: 34,500 టన్నులు ఇంకా విక్రయం చేయాల్సింది: 23,900 టన్నులు మొదటి క్రాప్‌లో 2,300 టన్నులు, రెండో క్రాప్‌లో 6,700 టన్నులు కిలోకు రు.7/- ల నుండి రు. 8/-ల మధ్య విక్రయం జరిగిలా చర్యలు తీసుకుంటాం.మిగిలిన దిగుబడిని మూడు, నాలుగు క్రాప్‌లుగా వర్గీకరించి ట్రేడర్లతో సంప్రదించి కిలోకు రు. 7/-ల ప్రకారం విక్రయం జరిపేందుకు చర్యలు తీసుకుంటాం.

### రోజువారీ ధర నిర్ణయం

చిట్వేలి ప్రాంతానికి చెందిన 56 మంది ట్రేడర్లు, ఢిల్లీ నుంచి వచ్చిన సేట్ లు ప్రతిరోజు ఉదయం 6:30 గంటలకు సమావేశమై ధరను నిర్ణయించి కలెక్టరేట్‌కు తెలియజేస్తే తదనంతరం అదే ధరను మీడియా ద్వారా ప్రతిరోజు రైతులకు తెలియజేసి గందరగోళానికి తావులేకుండా చూస్తామని కలెక్టర్ తెలిపారు.

### చెక్ పోస్టులు, నిఘా చర్యలు

చిట్వేలి, పెనగలూరు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, వెహికల్‌ల రాకపోకలు, విక్రయ ధరలపై నిఘా కొనసాగించడంతోపాటు రైతులను ఇబ్బంది పెట్టే సెట్ లు దళారుల సంబంధిత వ్యక్తుల సమాచారం సేకరించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

### ఇతర రాష్ట్రాలతో సమన్వయం

ఢిల్లీ, లక్నో వంటి రాష్ట్రాల హోల్‌సేల్ మార్కెట్ ధరలను పరిశీలిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఇంకా ధర పెరిగే అవకాశం ఉందని కూడా పేర్కొన్నారు.

### రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

సేట్‌లు, దళారులు కావాలని రైతులను ఇబ్బంది పెట్టితే, వారిని నోట్ చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వారి ప్రయోజనాలను కాపాడేందుకు పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.







## అందరం కలిసి రాజంపేటను అభివృద్ధి పథంలో నడుపుదాం..

రాజంపేట, మేజర్ న్యూస్‌బీ రాజంపేట బిజెపి యువ నాయకునికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పట్ల రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు వర్షం వ్యక్తం చేస్తూ రమేష్ నాయుడుకు అభినందనలు తెలియజేశారు. శనివారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో రాజంపేటకు విచ్చేసిన రమేష్ నాయుడు అభినందన సభకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు మరియు బిజెపి నాయకులకు ఆయన ఘన స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అభినందన సభలో చమర్తి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు డాక్టర్ సత్యప్రసాద్ రాజంపేటకు తొలిసారిగా రావడం చాలా ఆనందదాయకమని, అంతేకాకుండ రాజంపేట అభివృద్ధికి సహకరించాలని ముఖ్యంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్యుప్మెంట్స్ చాలా కొరతగా ఉందనీ, అంతేకాకుండా రాజంపేట నుండి నాగోతు రమేష్ నాయుడు విద్యార్థి దశ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి చేపట్టడం చాలా అభినందనీయమని వారు తెలిపారు వారు ఇలాంటి మరెన్నో పదవులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**విద్యార్థుల సమస్యలపై, రైతులు, ప్రజల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లడం జరిగింది అన్నారు. అయినప్పటికీ బీజేపీలో ఎన్నో పదవులను పొందడం జరిగిందన్నారు. పార్టీలో ఆయన చేసిన కృషిని పలువురు అభినందించారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ బిజెపి రాష్ట్ర మాజీ కవర్గ సభ్యులు అమ్మినేని విజయేంద్ర బాబు నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వాలి..

### ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోవడమేమిటి?

నాకు ప్రతిపక్షం ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్మోహన్ రెడ్డి అడుక్కోవడం చూస్తుంటే ఆయన ఎంత అవివేకో అర్థమవుతుందని, 151 సీట్ల నుండి 11 సీట్లకు పడిపోయిన ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకోకుండా తప్పు చేసిన వారి కోసం జైలు యాత్రలు చేస్తూ తప్పులను ప్రోత్సహించడమే అలవాటుగా పెట్టుకున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టారని, ప్రజలు వైసీపీ అరాచకానికి విసుగుచేంది చిత్తుచిత్తుగా ఓడించిన ఇప్పటికీ బుద్ధి తెచ్చుకోకుండా అదే విధంగా వ్యవహరిస్తున్నారని, మరి రాయలసీమ ప్రాంత బిడ్డ అని చెప్పుకుంటూ ఇక్కడ చేసిన ఘనకార్యాల వల్లే రాయలసీమలో కూడా వైసిపికి దారుణ పరాభవం ఎదురైందని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రతిపక్షంగా వృధాగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.

### సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష,,,

కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, దీపం పథకం, స్త్రీ శక్తి, డ్వాక్రా, అన్నదాత సుఖీభవ, పెన్షన్ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు, డీఎస్సీ, పోలీస్ రిక్రూట్మెంట్ కూడా చేశామని, మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా పక్షపాతిగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఎక్కడ స్త్రీ ఆనందంగా ఉంటే అక్కడ సుభిక్షం ఉంటుందని అందుకే తమ అక్క చెల్లెళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందని సత్య కుమార్ తెలియజేశారు. రాజంపేట ప్రాంతాన్ని కూడా కూటమి నాయకులు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి పథంలో నడపాలని, రాజంపేట ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలియజేశారు.



## గంధం వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి





**రాజంపేట, మేజర్ న్యూస్:** శనివారం రాజంపేట వజ్రం కళ్యాణ మండపంలో జరిగిన వరదరాజు, లక్ష్మీ నరసమ్మ కుమార్తె గౌతమి, వరుడు ధర్మతేజల నిశ్చితార్థ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. అనంతరం ఆ నూతన జంటను పసుపు పచ్చని అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టరుగా దేవరింటి శ్రీనివాసులు నియామకం

### - ఘనంగా సన్మానించిన తెలుగు యువత నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టరుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి రూరల్ మండల అధ్యక్షుడు దేవరేంటి శ్రీనివాసులుని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు శనివారం తిరుపతి రోడ్డులోని దేవతా నగర్ నందు గల టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,తెలుగు యువత మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజలు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం దేవరింటి శ్రీనివాసులు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఆయన కష్టాన్ని గుర్తించిన టిడిపి అధిష్టానం రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టరుగా నియమించడం హర్షణీయమన్నారు. టిడిపిలో కష్టపడ్డ వారికి తగిన ప్రతిఫలం ఉంటుందని చెప్పడానికి దేవరింటి శ్రీనివాసులే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబులు అసలైన పసుపు సైనికులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు. ఆ భగవంతుడు ఆశీస్సులతో భవిష్యత్తులో దేవరింటి శ్రీనివాసులు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## భద్రకాళి వీరభద్రుని ఉత్సవ మూర్తుల ఊరేగింపు

**చిట్వేలి మేజర్ న్యూస్:** భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయానికి ఉత్సవ మూర్తులు బెంగుళూరు నుండి చిట్వేలికి చేరుకున్నాయి. శనివారం, ఉదయం 11 గంటల సమయంలో ఉత్సవమూర్తులను పూల పల్లకిపై చిట్వేలి పురవీధులలో ఊరేగిస్తూ పాత చిట్వేలి భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయానికి ఉత్సవమూర్తులు చేరుకున్నారు. రథంపై పూల పల్లకిని ఏర్పాటు చేసి పురవీధులలో భక్తులకు స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. అంగరంగ వైభవంగా మేళతాళాల నడుమ ఊరేగింపు సాగింది స్వామి అమ్మవార్ల వెంట భక్తులు ప్రధాని లాగుతూ హర హర మహాదేవ శంభో శంకర నినాదాలు చేస్తూ జై భద్రకాళీ మాత అని ఆలపిస్తూ స్వామి అమ్మవార్లు వెంట భక్తులు నడిచారు. ఆలయానికి వెళ్లిన ఉత్సవమూర్తులకు మహా మంగళహారతి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం

### -ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్య నారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం భూగర్భజలశాఖ ఉద్యోగులతో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావలసిన పిఆర్ సి అరియర్,డి. ఎ .అరియర్ వాటిని పట్టించుకోలేదు అలాగే 3 సంవత్సరాల సరెండర్ లీవ్స్ పెండింగ్ ఉన్నాయి. ఉద్యోగులను పట్టించుకోని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు మండల కేంద్రం లో కాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకా యిలను జామచేసుకొని ఇటు ఇల్లు, అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతాయి అని రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు ఉద్యోగులతో చెప్పారు దీనికి అందరు ముక్తకంఠంతో ఏకగ్రీవం తెలిపారు. సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, రాయచోటి తాలూకా అధ్యక్షులు ఓ సాయికుమార్, తాలూకా కార్యదర్శి సుజిత్ డాల్ మరియు భూగర్భజల శాఖ, ఉద్యానవన శాఖ, మత్స్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో బీసీలకే అగ్ర తాంబూలం

### -బీసీల పక్షపాతి మండిపల్లి కుటుంబం



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వము ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ శాతం బీసీలను ఎంపిక చేసి వారికి పదవులు కట్ట బెట్టడంలో మండిపల్లె కుటుంబం మొగ్గు చూపడం ఆనందమని జిల్లా మాజీ ప్రచార కార్యదర్శి కునాసి సుబ్బరాజు యాదవ్ తెలిపారు. శనివారం సంబేపల్లి లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే బిసిలకు అనేక విధాలుగా మేలు చేసిందన్నారు . రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి తో పాటు కార్యకర్తలు, నాయకులకు గుర్తింపు ఇచ్చే నామినేటెడ్ పదవులను బిసిలకు కేటీయిస్తూ బిసి పక్ష పాతి గా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి నిలిచారన్నారు. ఫారెస్ట్ డైరెక్టర్ ,కుమ్మరి సంఘం డైరెక్టర్, మైనార్టీ ఫైనాన్స్ , వడ్డెర సంఘ రాష్ట్ర డైరెక్టర్ తదితర పదవులు బిసిలకు కల్పించి వారికుటుంబం లో ఆనందం నింపారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పని చేస్తున్నారని కొని యాడారు. మంత్రిపై లేనిపోని నిందారోపణలు మాని అభివృద్ధికి వైయస్ఆర్సీపీ సహకరించాల న్నారు. గత పాలకులు బీసీలను గౌరవించలేదన్నారు. ప్రజలకు మేలు చేసే వ్యక్తి మా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనేది అర్థం చేసుకుంటే మంచిదన్నారు . రాయచోటిని జిల్లాను చేశానని వైసిపి వారు చెప్పుకోవడం హాస్యాస్పదమని భౌగోళికంగా రాయచోటి ఆరు నియోజక వర్గాలకు మధ్య ఉండాది కాబట్టే జిల్లా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ సి నాయకుడు జిరాక్స్ రమణ పాల్గొన్నారు.

## మానవత్వానికి,మత సామరస్యానికి ప్రతీక హెల్పింగ్ మైండ్స్

### - ముస్లిం యువకుడి అంత్యక్రియల్లో హిందు-ముస్లింలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సొంత కుటుంబ సభ్యులు, రక్తసంబంధికులు రాకపోయినా మేమున్నామంటూ ఇస్లాం మతానికి చెందిన యువకుడి అంత్యక్రియలు నిర్వహించి హెల్పింగ్ మైండ్స్ బృందం మానవత్వాన్ని చాటుకుంది. మదనపల్లి పట్టణంలో చిత్తుకాగితాలు సేకరిస్తూ జీవనం సాగించే యువకుడు స్థానిక ఇందిరా నగరులో మరణించడంతో స్థానికుల సమాచారంతో మదనపల్లి టూ టౌన్ పోలీసు వారు మదనపల్లి బోధన ఆసుపత్రి మార్చురీలో అతని మృతదేహాన్ని ఉంచారు. అతని ఆచూకీ మరియు అంత్యక్రియలకు అతని కుటుంబ సభ్యులు ఎవరు ముందుకు రాకపోవడంతో మదనపల్లి టూటౌన్ పోలీస్ వారు హెల్పింగ్ మైండ్స్ బృందానికి సమాచారం ఇవ్వగా మదనపల్లి స్మశానంలో ఇస్లాం మతానుసారంగా పవిత్రంగా అతని మృతదేహానికి అంతక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ అంత్యక్రియల్లో హిందూ,ముస్లిం సోదరులు కూడా పాల్గొనడం చాలా విశేషం. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఏ మృతదేహాన్ని కూడా అనాధగా వదలకుండా మేమున్నామంటూ ఆఖరి మజిలీని వారివారి మతానుసారంగా సాంప్రదాయబద్దంగా నిర్వహిస్తూ మతసామరస్యాన్ని పెంపొందిస్తూ తమ సంస్థ సేవలు ముందుకు సాగుతున్నాయని మదనపల్లి పరిధిలో ఎవరైనా అనాథలుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులు రక్తసంబంధీకులు రాకపోతే ఆత్మ బంధువులుగా హెల్పింగ్ మైండ్స్ సంస్థ ముందుంటుందని స్పష్టం చేశారు. మానవతా విలువలను పెంచుతూ,మత సామరస్యంగా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలను మదనపల్లి పట్టణ ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూసఫ్,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కమ్మల ఆనంద్,ఫయాజ్,గౌస్,నవీన్,ఏజేబీజే వెల్డింగ్ గౌస్ బాషా పాల్గొన్నారు.



# శ్రీ సాయిలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై వర్క్‌షాప్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు విద్యార్థుల కోసం ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ కమ్యూనికేషన్ మరియు ప్రెజెంటేషన్ స్కిల్స్ అంశాలపై ఒకరోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. నేటిపోటీ వాతావరణంలో విద్యార్థులు విజయాన్ని సాధించాలంటే సబ్జెక్ట్ నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా అత్యంత అవసరమని ఈ వర్క్‌షాప్ ద్వారా మరోసారి ప్రతిపాదించబడింది. ఈ వర్క్‌షాప్‌కు ప్రముఖ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ట్రైనర్ ఏ. రామేశ్వర్ గౌడ్ ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా హాజరై శిక్షణ అందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన చెప్పారు ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నంత మాత్రాన సరిపోదు. దానిని సరైన రీతిలో వ్యక్తపరచడం, ఎదుటి వారికి క్లుప్తంగా మరియు స్పష్టంగా వివరించడం చాలా ముఖ్యం. ఆత్మన్యూనతా భావాన్ని దూరం చేసుకుని కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నైపుణ్యం సాధిస్తే ప్రతి విద్యార్థివిజయాన్నిసాధించగలడు అని పేర్కొన్నారు. అలాగే ఇంట ర్వ్యూలలో తరచుగా ఎదురయ్యే ప్రశ్నలు, వాటికి సమాధానాలు చెప్పే విధానంపై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. ఇంటర్వ్యూ అనేది కేవలం టెక్నికల్ పరీక్ష మాత్రమే కాదు, మన వ్యక్తిత్వాన్ని, మన ఆలోచనలను, మన కమ్యూనికేషన్ శైలిని అంచనా వేయడానికి ఒక వేదిక. అందువల్ల విద్యార్థులు తమ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని సరిగా ప్రాక్టీస్ చేస్తే ఏ ఇంటర్వ్యూనైనా సులభంగా అధిగమించగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాము. మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్ వంటి అంశాలలో శిక్షణ పొందితే విద్యార్థులు మరింత ఆత్మవిశ్వాసంతో ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకోవచ్చు. నేటి తరానికి పోటీ ప్రపంచంలో నిలబడటానికి ఇవి తప్పనిసరి నైపుణ్యాలు. క్రమ శిక్షణ, అంకితభావం, కష్టపడి చదివే మనస్తత్వం ఉంటే లక్ష్యం చేరుకోవడం చాలా సులభం. ప్రతి విద్యార్థి కళాశాలలో జరిగే ప్రతి అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి" అనిసూచించారు. ఈవర్క్‌షాప్‌లోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ వర్క్‌షాప్ ద్వారా అనేక విలువైన విషయాలను నేర్చుకున్నామని, భవిష్యత్తు కెరీర్‌లో ఇవిఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు



# బాల్య వివాహాలను అరికట్టాలి



**కలికిరి మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుంధతి రెడ్డి సర్తాజ్ విద్యార్థినిలకు సూచించారు. కలికిరి మండల కేంద్రంలో శనివారం జడ్పీ జిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందు ఎం జయమ్మ ఆధ్వర్యంలో సంకల్ప మిషన్ పై బాలికలకు వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలు వివాహాలు చేసుకోకూడదని అన్నారు. ఈ బాల్య వివాహాల వలన బాలికలకు ఆరోగ్యం, విద్య మంచి భవిష్యత్ దూరంఅవుతాయని,అనారోగ్యంలాంటిపరిస్థితులనుఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అందుకే బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టాలని అన్నారు. అంతే కాకుండా వారు ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని అన్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా బాలికలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1078కి,అత్యవసరసమాచారం కోసం 112 ,181 నంబర్లకు సమాచారాన్ని అందివాలనిఅన్నారు. కార్యక్రమంలోఎంఎల్‌హెచ్‌సిగీత, అంగన్వాడీ కార్యకర్త అమ్మాజీ ,ఏఎన్ఎమ్స్, ఆశా వర్కర్లు, బాలికలు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటు చేసి తొగటవీర క్షత్రియులకు అండగా నిలవాలి

## – సీఎం చంద్రబాబు నాయుడుకి తొగటవీర క్షత్రియ నాయకుల వినతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పలు బిసి కులాల వారికి కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నారని,అదేతరహాలో తొగటవీర క్షత్రియుల కొరకు తొగట కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్,డైరెక్టర్లు నియమించాలని తొగటవీర క్షత్రియ రాష్ట్ర,జిల్లాస్థాయి నాయకులు సీఎం చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోనే టిడిపి కేంద్ర కార్యాలయంలో స్టేట్ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ డెవలప్ మెంట్ ఛైర్మన్ రాజశేఖరకు తొగటవీర క్షత్రియ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి,కోశాధికారి నరముల శ్రీనివాసులు, రాయలసీమ అధ్యక్షుడు బొమ్మల వెంకటరత్నం, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు భోజనపు వెంకట నారాయణ,తిరుపతి జిల్లా అధ్యక్షుడు మందపల్లి బాబు,కడప జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ,పల్నాడు జిల్లా అధ్యక్షుడు చూపూరి బాలయ్య ,ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పల్లా మల్లికార్జున రావు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు అనంత మల్లికార్జున, బాపట్ల జిల్లా అధ్యక్షుడు గంజికుంట పురుషోత్తం, ఏలూరు జిల్లా అధ్యక్షుడు సైదం చకారి,చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పురుం మల్లయ్య,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు నరముల అరుణ్ బాబు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొగట కార్పొరేషన్ ఏర్పాటు చేసి తొగటవీర క్షత్రియులను ఆదుకోవాలన్నారు. చేనేతరంగానికి జీఎస్టీ మినహాయింపు నివ్వాలని,పట్టు రాయితీ అమలు చేయాలని,అర్హులందరికీ నేతన నేస్తం ద్వారా ఏటా రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తిరుపతి, మంగళగిరి పట్టణాలలో కార్పొరేషన్ భవనాల నిర్మాణం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి తొగటవీర కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమకు అన్నివిధాల అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజశేఖర్ స్పందిస్తూ తొగట వీర క్షత్రియుల వినతిపత్రాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



# అవార్డులు గురుతర బాధ్యతను మరింత గుర్తు చేస్తాయి



**రాజంపేట మేజర్ న్యూస్:** అవార్డులు గురుతర బాధ్యతను మరింత గుర్తు చేస్తాయనీ అన్నమయ్య జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యయురాలుగా అవార్డులు పొందిన భారతి,జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులు గా జనార్ధన్ లు అన్నారు. శనివారం వీరి ఇరువురిని రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె పి.యం.ఎస్ జె ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహ ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ గురుపూజోత్సవం నిర్వహించి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులు భారతీనీ, ఉత్తమ ఉపాధ్యాయుడు జనార్దన్ ను సహ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రశంసించారు.

# రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రికి, రమేష్ నాయుడుకు ఘనంగా స్వాగతం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** కుటుంబ ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకు కస్తూరి విశ్వనాథ నాయుడు ఘనంగాస్వాగతం పలికారు. రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణంలోనితెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ ఆరోగ్య వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మొట్టమొదటిసారిగా రైల్వే కోడూరు విచ్చేసిన శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు కూటమి సభ్యులు ఘనంగా స్వాగతం పలికుతూ శాలువాలతో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజక వర్గంలోని ఐదు మండలాల కూటమి సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# యువత సంపాదనతోపాటు మానవ విలువలను పెంపొందించాలి

- ప్రేమానురాగాలు పంచినప్పుడే జీవితానికి సార్థకత
- సైకాలజి స్టూడెంట్,కౌన్సిలర్ డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి






**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రేమానురాగాలు ఇతరులకు పంచినప్పుడే జీవితానికి సార్థకత వస్తుందని సైకాలజి స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి పేర్కొన్నారు. శనివారం మదనపల్లి పట్టణం స్థానిక సొసైటీ కాలనీలో గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు విద్యార్థులకు పోటీ ప్రపంచంలో విద్య,ఉద్యోగం, సంపాదన, మానవ విలువల బ్యాలెన్స్ చేయడంపైన అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకి పెద్దలకు మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. యాంత్రిక జీవన ప్రయాణంలో పెద్దలు సంపాదనపైన అధిక సమయం వెచ్చిస్తూ,పిల్లలకు దూరమై వారి మధ్య అంతరం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు,యువత సంపాదనపై దృష్టి పెట్టి మానవ విలువలు విస్మరించవద్దని హితవు పలికారు. ముఖ్యంగా పిల్లలతో తల్లితండ్రులు కొంత సమయం గడపగలిగితే వారి మధ్య మంచి అనుబంధం,ప్రేమానురాగాలు వికసిస్తాయని పేర్కొన్నారు. డబ్బు అవసరాలను మాత్రమే తీర్చు తుందని,ప్రేమ శాశ్వతంగా సంతోషాన్ని పంచుతుందని గుర్తు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ విద్యార్థినులతో కలసి అన్నమరెడ్డి చాముండేశ్వరిని శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని స్ఫూర్తిని పొంది ఆదర్శవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత సి. అజయ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో మహిళలకు పెద్దపీట

**శ్రీ శక్తి సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ - దాసరిపల్లి జయచంద్రరెడ్డి**









**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి దంపతులు శనివారం సీఎం చంద్ర బాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాగా మహిళా మణుల కోసం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం బహిరంగ సభకు మొదట స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆయన సతీమణి కల్పనా రెడ్డి వేలాదిమంది మహిళలతో విజయోత్సవ ర్యాలీగా మార్కెట్ యార్డ్ చేరుకు న్నారు. సభా వేదిక వద్దకు తంబళ్లపల్లె నియో జకవర్గ మహిళాలోకం వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు .ఈ సందర్భంగా దాసరిపల్లి జయచంద్రరెడ్డి సతీమణి కల్పనా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు డ్వాక్రా సంఘాలతో ప్రారంభించి నేడు శ్రీ శక్తి ఉచిత బస్ సర్వీస్ వరకు అన్ని పథకాలు మహిళలకు ఇచ్చి వారికి రక్షణ కవచంగా నిలబడి మహిళా పక్షపాతిగా మారినట్లు ప్రశంసించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఇంటి పట్టా, పక్కా ఇల్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, వడ్డీ లేని రుణాలు, మహిళకు రక్షణ, బాలిక విద్య, తల్లి బిడ్డ సంక్షేమంతో పాటు నేడు శ్రీ శక్తి తో మహి ళలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉన్నట్లు తెలిపారు. అనంతరంజయచంద్ర రెడ్డి మాట్లాడుతూ కూటమి పాలనలో మహిళలకు పెద్దపీట వేశారని, సూపర్ సిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతి హామీని నెరవేర్చి వెనుకబడిన తంబళ్లపల్లి రైతాంగానికి హంద్రీనీ వాజలాలు రప్పించిన ఘనత చంద్రబాబుకు దక్కినట్లు చెప్పారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కు సీఎం తో పాటు మంత్రులు పూర్తి సహకారం అందిస్తున్నారని భవిష్యత్తులో తంబళ్లపల్లె నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి నేను చేస్తున్న కృషికి తెలుగుదేశం పార్టీ తోబాటు కూటమి నాయకులు, మహిళలు అండగా నిలవాలని కోరారు. అనంతరం జయ చంద్రారెడ్డి దంపతులు నియోజకవర్గంలోని 1035 మహిళా సంఘాలకు రూ 72.35 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును పంపిణీ చేశారు.. ఈ శ్రీ శక్తి కృతజ్ఞత సభకు ఆరు మండలాల నుండి వేలాదిగా మహిళలు హాజరు కావడంతో సభా ప్రాంగణంం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో నియో జకవర్గంలోనినాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్ రెడ్డి, సీడ్ మల్లికార్జున నాయుడు, త్యాగరాజ్ను, సురేష్, కెవి రమణ, మస్తాన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రవిచంద్ర, టిడిపి మహిళా మణులు సుజాత, గంగాదేవి,కె.వి ప్రసన్నకుమారి, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రికి స్వాగతం పలికిన సురేంద్ర యాదవ్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి తెలుగుదేశం పార్టీ రాజంపేట పాం ్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ కురబలకోట మండలం,అంగళ్లు కూడలి వద్ద ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మంత్రిని శాలువాతో సన్మానించి, శ్రీకృష్ణుడి విగ్రహాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ రాకతో అంగళ్లులో సందడి వాతావరణం నెలకొం దన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అమలు చేస్తున్న తీరును మంత్రికి వివరించగా ప్రత్యేకంగా అభినందించారన్నారు. మూడు పార్టీల నాయకులు కలిసికట్టుగా పనిచేసి



ప్రజాసమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేవిధంగా కృషి చేయాలని సూచించారన్నారు. ఏపీ వైద్యఆరోగ్య శాఖను మంత్రి సత్య కుమార్ యాదవ్ సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు.

# సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆలోచనలను వ్యాపారంగా మలచుకోవచ్చు

- మిట్స్ యూనివర్సిటీలో అవగాహన సదస్సు
- హాజరైన ఐ.బి.ఎం కంపెనీ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ మహేష్ పవన్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎం.బి.ఏ మరియు ఎం.సీ.ఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు "విద్యార్థుల ఆలోచనను వ్యాపారంగా మార్చు కోవడం ఎలా"అనే అంశంపై ప్రత్యేక సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మహేష్ పవన్ సాతవల్లి,అసోసియేట్ డైరెక్టర్,కింద్రిల్,ఐ.బి.ఎం కంపెనీ,బెంగళూరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాటా ్లడుతూవ్యాపారఆవిష్కరణలు,స్టార్ట్-అప్‌ల ప్రాధా న్యం,ఆవిష్కరణల ద్వారా కొత్త అవకాశాలు ఎలా సృష్టించుకోవచ్చో వివరించారు. ఒక ఆలో చనను కేవలం ఆలోచనగా వదిలిపెట్టకుండా, దానిని ప్రణాళికాబద్ధంగారూపకల్పన చేసి,తగిన వనరులు సమకూర్చుకొని,సమాజ అవసరాలకు అనుగుణం గా మార్చుకుంటే అది విజయ వంతమైన వ్యాపా



రంగామారుతుందనిఉదాహ రణలతో విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల మద్దతుతో స్టార్ట్-అప్‌లకులభిస్తున్న సౌక ర్యాలు,ఫండింగ్అవకాశాలు,మెంటారింగ్ సహకా రం గురించి అవగాహన కల్పించారు. అలాగే వ్యాపార రంగంలో ఎదురయ్యే సవాళ్లు,వాటిని ఎదుర్కొనేవ్యూహాలు,టీమ్‌వర్క్,మార్కెటింగ్ టెక్నా లజీ వినియోగం వంటి అంశాల ద్వారా తమ ఆలో చనలనువ్యాపారంగామలుచుకోవచ్చని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ఈ.డి సెల్ కో-ఆర్డినేటర్ కే.కవిత,డాక్టర్ ఎమ్ శరవణ ముత్తు,పి.శేషు కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చెయ్యండి

**3వ అదనపు జిల్లా జడ్జి. ఏ. ప్రవీణ్ కుమార్**



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ఈ నెల 13 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చెయ్యాలని 3వ అదనపు జిల్లా జడ్జి . ఏ. ప్రవీణ్ కుమార్ అన్నారు, శనివారం పోలీసులు అధికారులు, బ్యాంకు అధికారులు మరియు ఇన్సూరెన్స్ కంపెనీ వారితో రాజంపేట కోర్టు హాల్‌లో సమావేశం నిర్వహి ంచారు, ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అన్ని రాజీ కావలసిన కేసు లను కక్షిదారులను పిలిపించి రాజీ చేసుకునే విధంగా ఆయా అధికారులు కృషి చేయాలనివీలైనంతత్వరగాకేసులనుపరిష్కరించుకొనికక్షిదారులు ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. రాజీ మార్గమే రాజా మార్గం అని కక్షిదారులు తమ వివాదాలు పరిష్కరించుకోవాలని దీనికి జాతీయ లోక్ అదాలత్ మంచి వేదిక అని ప్రజలందరూ ఈ జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని జడ్జి తెలిపారు ఈ సమావేశం లో పోలీస్ అధికారులు, బ్యాంకు అధికారులు బార్‌ప్రెసిడెంట్ పి హనుమత్ నాయుడు, ఏపీపీ, న్యాయవాదులు పాల్గొన్నారు.

# రాజంపేట పోలీ వాసి డాక్టర్ కోలా నాగేంద్రకి పీహెచ్‌డీ పట్టా



**రాజంపేట, మేజర్ న్యూస్:** మండలంలోని పోలీ న్యూ కాలనీకి చెందిన కోలా నాగేంద్ర డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, హైదరాబాద్ నుండి కామర్స్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు."భారతీయ ప్రభుత్వ రంగ సంస్థలలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ పాత్ర అనే శీర్షికతో ఆయన పరిశోధనను ప్రొఫెసర్ డాక్టర్ డి. రవీంద్రనాథ్ సోలమన్ మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు. ప్రస్తుతం డాక్టర్ నాగేంద్ర ఇండియన్ మెరిటైమ్ యూనివర్సిటీ, చెన్నై క్యాంపస్‌లో ఫ్యాకల్టీ (ఫైనాన్స్,అకౌంట్స్)గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేంద్ర తన గైడ్, యూనివర్సిటీ, కుటుంబ సభ్యులు, మిత్రులకుకృతజ్ఞతలు తెలిపారు. రూరల్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి ఉన్న విద్యార్థులు కూడా ఉన్నత చదువులు కొనసాగించి, పరిశోధనలో రాణించడానికి ఇది ప్రేరణాత్మక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రాజంపేట పర్యటనలో భాగంగా మంగంపేట లోని పెట్రోల్ బంక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను ప్రారం భించాను. పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించవచ్చు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికిదారితీస్తుంది. ఇలాంటిప్రాజెక్టులుభవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయి.



## 5జి,6జి టెక్నాలజీలతో విప్లవాత్మకమైన మార్పులు

– ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక టెక్నికల్ టాక్




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థుల కోసం 5జి 6జి టెక్నాలజీల అనువర్తనాలు,కేస్ స్టడీస్ అనే అంశంపై శనివారం ప్రత్యేక టెక్నికల్ టాక్ కార్యక్రమం నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి నిపుణులు నారు ప్రదీప్,శాస్త్రవేత్త–ఇ,టెలిమాటిక్స్ అభివృద్ధి కేంద్రం (సి–డాట్),బెంగళూరు హాజరై ఆధునిక కమ్యూనికేషన్ రంగంలో వస్తున్న మార్పులు,పరిశోధనలు,పరిశ్రమలకు దోహదం చేసే వాస్తవ ఉదాహరణలు విశ్లేషించారు.వక్తలు ప్రదీప్ మట్లాడుతు 5జి టెక్నాలజీ ఆరోగ్య సంరక్షణ,స్మార్ట్ సిటీలు,పారిశ్రామిక ఆటోమేషన్,ఆన్‌లైన్ విద్య రంగాల్లో వేగవంతమైన మార్పులకు దారితీస్తుందన్నారు.ఇక 6జి టెక్నాలజీ హైస్పీడ్,హోలోగ్రాఫిక్ కమ్యూనికేషన్,ఏఐ ఆధారిత స్మార్ట్ సేవాల ద్వార మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు .ప్రారంభోత్సవ కార్యక్రమానికే కళాశాల యాజమాన్యం డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రతినిధులు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు,ఈసీఈ హెచ్ఓడీ డాక్టర్ కె.వి.వరప్రసాద్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పోల్గొనారు.

## కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగ అవకాశాలు

**కలికిరి మేజర్‌న్యూస్**: శాంభవి మ్యాన్ పవర్ సంస్థ ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లా కోర్టులలో కాంట్రాక్టు పద్ధతి పై హౌస్కీపింగ్ మరియు సూపర్వైజర్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని సంస్థ చైర్మన్ జైపాల్ తెలిపారు. జిల్లాలోని 14 కోర్ట్ కార్యాలయాలలో హౌస్ కీపింగ్ పని చేయుటకు నెలకి జీతం 12,384 రూపాయలు, సూపర్వైజర్ కు 22,391 రూపాయలు ఇవ్వబడునని, వీరికి పిఎఫ్ , ఈఎస్ఐ కూడా వర్తించునని చిత్తూరు , తిరుపతి, మదనపల్లి, పీలేరు, శ్రీకాళహస్తి, పుత్తూరు, పుంగనూరు, పలమనేరు, కుప్పం, తంబళ్లపల్లి, పాకాల, వాయల్పాడు, నగిరి, సత్తి వేడు, ప్రాంతాలలో ఉన్న కోర్టుల నందు ఈ హౌస్ కీపింగ్ ఉద్యోగ అవకాశాలు కలవు, ఈ ప్రాంతాలలో ఉన్న లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని , కావలసిన అర్హతలు, 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న వారు, వయస్సు 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. 10- 9-2025వ తేదీ నుండి 20-9-2025వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవలేనని, మీరు ఇంటర్వ్యూకు వచ్చేటప్పుడు మీ ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని రావాలని, మీకు కావలసిన సమాచారం కోసం 8008975306 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించ గలరని ఆయన తెలియజేసారు.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన బిజెపి మండలాధ్యక్షుడు ముక్క రూపేష్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్‌ని మర్యాద పూర్వకంగా కలసిన ఓబుళవారిపల్లి బిజెపి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి. రాజంపేట లో నిర్వహించిన నాగోతు రమేష్ నాయుడుకి రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకొన్న సందర్బంగా నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరు అయినా సందర్బంగా రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబుళవారిపల్లి మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గడ్డం చెంగల్ రాజు, పులపత్తూరి రామసుబ్బారెడ్డి, గల్లా శ్రీధర్,ప్రశాంత్ రెడ్డి,కేశవ రాజు,రాజేష్ వర్మ, సుబరమణ్యం,విశ్వనాథ్ నాయుడు,మండల అధికారులు, కార్యకర్తలు మరియు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ముక్క రూపేష్ రెడ్డి బిజెపి ఓబుళవారిపల్లి మండల అధ్యక్షులు.



# ప్రజా సమస్యలపై కలెక్టర్ స్పందన



### జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకుల బృందం వినతులు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్** : ఒంటిమిట్ట మండల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాల్సిందిగా రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి, టీడీపీ చమర్తి జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రజల తరపున వినతులు అందించగా, కలెక్టర్ ప్రతి అంశంపైనా స్పందిస్తూ సానుకూల హామీలు ఇచ్చారు. రాచకుడిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని కుడమలూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే కుడమలూరు ఇళ్ల పట్టాలు సబ్ డివిజన్ స్కెచ్ పూర్తి కావడంతో, గ్రామానికి స్థలాలు కేటాయించి ఎన్టీఆర్ గృహనిర్మాణం చేపడతామని తెలిపారు.ఒంటిమిట్ట చెరువు నీటి సమస్యపై కూడా కలెక్టర్ స్వయంగా కల్పించుకొని ఆదేశాలు జారీ చేశారు. పెన్నా నదిలో నీటి నిల్వలు ఉండటంతో తాత్కాలికంగా ఐదు ఆరు రోజుల్లో చెరువుకు నీరు వదిలివేయడానికి చర్యలు ముమ్మరం చేయాలని సంబంధిత అధికారులకు చూసి స్తామని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. సదరం సర్టిఫికెట్లు గోల్మాల్ అంశాన్ని నాయకులు వివరించగా, కలెక్టర్ స్పందిస్తూ – అర్హులందరికీ తప్పకుండా పింఛన్లు అందేలా చూడాలని, అనర్హులను తొలగించే దిశగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు.ఒంటిమిట్ట గంగమ్మ గుడి సమస్యను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన శ్రద్ధతో విన్నారు. మాధవరం గ్రామంలో జరిగిన ఆత్మహత్యలు, సుబ్బారావు కూతురు లక్ష్మి ఉద్యోగం, భూ అక్రమాలు, లోకేష్ బాబు రెడ్‌బుక్‌లో ప్రస్తావించబడిన ఎంక్వయిరీల విషయాలు కూడా కలెక్టర్‌కు వివరించబడ్డాయి. లక్ష్మి ఉద్యోగ సమస్యపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపీ ఇంచార్జి జగన్మోహన్‌రాజుతో పాటు, ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలిరాయుడు తదితరులు పాల్గొన్నారు.ప్రజల సమస్యలపై కలెక్టర్ ఇచ్చిన హామీలు శుభ పరిణామానికి దారితీస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడండి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు శనివారం కొర్లకుంట పంచాయతీలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అందకారంలోకి పోతున్న రాజ్యాన్ని కాపాడాలని ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతల పూరి నాగమ్మ డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మోడీ శివయ్య మాట్లాడుతూ అమెరికా టారిఫ్ పెంపుకు వ్యతిరేకంగా వామపక్షాల పిలుపు వరకు నిరసన చేయడం జరిగిందని అన్నారు.భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు.అక్వా టెక్స్టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయి. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయి. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు అని అన్నారు.మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతున్నది అన్నారు.అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయి. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా ఉంది.ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదు అన్నారు.ట్రంప్‌తో సహాఅమెరికాపెత్తందార్లు మన దేశాన్ని అవమానపరుస్తూ ప్రకటనలు చేస్తున్నా కూడా మోడీ ప్రభుత్వం కిమ్మనడం లేదు.మన దేశ ప్రయోజనాలుకాపాడేందుకు,సార్వభౌమత్వ పరిరక్షణకొరకుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సుబ్బమ్మ ప్రవమ్మశివయ్యరమణశంకర్ లక్ష్మయ్య పెంచలయ్యశంకరయ్యనాగేంద్రతదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పార్టీ శ్రేణులు పిలుపు నిచ్చారు. శనివారం అంగళ్లు కూడలిలో గోల్డన్వ్యాలీ విద్యా సంస్థల అధినేత,క్రియాశీలక నాయకులు ఎన్.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో బిజేపీ జెండాను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాయ కులు,ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు సమన్వయంతో పాటు పడాలన్నారు.బూత్ స్థాయి నుండి మండల ,జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు కూడా శక్తివంతం చేయాల్సిన అవసరం ఉంద న్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను సన్నద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహా రెడ్డి,జిల్లా అధ్యక్షులుసాయిలోకేష్,నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు,కూటమి నాయకులు సురేంద్ర యాదవ్,రాజారెడ్డి ,గుణశేఖర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మారపరెడ్డి,వై.జి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు రామకృష్ణా రెడ్డి మృతి టిడిపికి తీరనిలోటు

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు నివాళి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందిన రామసముద్రం మండల మాజీ అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పేర్కొన్నారు.శనివారం ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.అదేవిధంగా మాలేపాడు పంచాయతీ,ఆవులపల్లిగ్రామం టీడీపీ నాయకులు కృష్ణ తల్లి రంగమ్మ పార్దివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శివశంకర్ రెడ్డి,సర్పంచ్ ఇంజం వెంకటరమణ,టీడీపీ సీనియర్ నాయకులు చలపతి నాయుడు,మాజీ సర్పంచ్ తిప్పన్న,డాక్టర్‌శివ,విశ్వనాథనాయుడు,టీడీపీనాయకులుపెంచుపాడు స్వామి, చంద్ర,లక్ష్మినారాయణ,గుట్టరమణ,శ్రీరాములురెడ్డి,చెన్నకేశవులునాయుడు, నాగరాజు,శివ,హేమంత్‌రెడ్డి,శ్రీనాథ్ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** సెట్టిగుంటలో పచ్చదనాన్నిప్రోత్సహిస్తూ మొక్కలు నాటాడు. అన్నమయ్యజిల్లా రైల్వే కొడూరు నియోజకవర్గం సెట్టిగుంటపల్లె గ్రామంలోని గ్రామదేవత ఆలయాన్ని సందర్శించానరు.అనంతరం కొడూరులో స్వాతంత్ర్యసమరయోధులుఅల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాడు.

రాజంపేట పర్యటనలో భాగంగా మంగంపేటలోని పెట్రోల్ బంక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను ప్రారంభించాను. పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటువిద్యుత్ ఖర్చులను తగ్గించవచ్చు.





ఇది గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి దారితీస్తుంది. ఇలాంటి ప్రాజెక్టులు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని స్తాయి. ఓబులవారి పల్లె మండలంలోని కొర్లకుంట పంచాయతీలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాను. గ్రామాభివృద్ధి కోసం మా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల సంతోషం-సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోంది.

## విశ్వ హిందూ పరిషత్ వారికి దేవాదాయ శాఖలలో స్థానం, బొమ్మవరం గ్రామస్తులకు డాక్టర్‌ను కల్పించాలని విజ్ఞప్తి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ నాగోతు రమేష్ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా రాజంపేటలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ని విశ్వహిందూ పరిషత్ రైల్వే కోడూరు ప్రఖండ ఆధ్వర్యంలో దర్శి వెంకటరెడ్డి, సురేశ్ రాజు,సుగవాశి మల్లికార్జున, సోడిశెట్టి మణి కలిసి దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల కమిటీలలో ఆధ్యాత్మిక సంస్థలకు చెందిన వారికి ఒక్కరికి కూడా స్థానం కల్పించాలని కోరారు. ధర్మం దేవాలయాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సంస్థలకు స్థానం కల్పించకపోవడం చాలా దిగ్భ్రాంతికి గురి చేసింది.కావున కమిటీలను పునఃపరిశీలించి విశ్వహిందూ పరిషత్ వారికి దేవాదాయ కమిటీలలో స్థానం కల్పించాలని కోరుతూ ఆరోగ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా బొమ్మవరం గ్రామస్తులకు డాక్టర్ : రైల్వే కోడూరుకి వైద్య రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మొట్టమొదటి సారిగా వచ్చిన సందర్భంగా బొమ్మవరం గ్రామానికి విలేజ్ క్లీనిక్ లో డాక్టర్ ను ఏర్పాటు చేయాలని బొమ్మవరం గ్రామస్తులు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను వినతి పత్రం ద్వారా కోరారు.ఈ విషయం మీద సానుకూలంగా స్పందించిన మంత్రి అఫ్రైడ్ చేసి డాక్టర్ ను ఏర్పాటు చేస్తాం అని మాట ఇచ్చారని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు చెరువు సర్పంచ్ సుబ్బారావు వర్మరాజు భారత్ రాజు అశోక్ రాజు గ్రామ ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు.



## ట్రంప్ విధించిన సుంకాలను రద్దుచేయాలి : మదనపల్లెలో నిరసన వ్యక్తం చేసిన సిపిఐ

**మదనపల్లె మేజర్‌న్యూస్ :** ట్రంప్ విధించిన సుంకాలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మదనపల్లె లో సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళి, కార్యవర్గ సభ్యులు సాంబ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద జరిగింది. వారు మాట్లాడుతూ.. అమెరికా అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆక్వా, టెక్స్టైల్, గార్మెంట్స్ రంగాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని తెలిపారు. మిల్లులు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న వేలాది మంది




మహిళా కార్మికుల ఉపాధిప్రమాదంలో పడుతుంది అన్నారు.అమెరికా వీసా నిబంధనల కఠినతరం చేయడం సరైనది కాదన్నారు. అమెరికా విధానాల పట్ల కేంద్ర ప్రభుత్వ మౌనంగా ఉండటం సరైంది కాదన్నారు. భారతదేశ వాణిజ్య ఎగుమతి, దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాల టారిఫ్ లను తక్షణమే రద్దుచేయాలని, అమెరికా ఆంక్షల పట్ల మోడీ ఉదాసీన వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. అమెరికా ప్రపంచ పోలీస్ గా పెత్తనం చేయడం తగదన్నారు. అమెరికా ప్రపంచదేశాల మధ్య యుద్దాలను ప్రోత్సహించి, ఆయుధ వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటి కయినా భారత్ రష్యా, చైనా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మాధవ్, ముభారక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు



మహమ్మద్ షఫీవుల్లాను సన్మానిస్తున్న సిబ్బంది

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేస్తున్న షేక్ మహమ్మద్ షఫీ ఉల్లా కి శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకుర్తి శ్రీధర్ , మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి మరియు డిఈఓ సమక్షంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం జరిగింది . ఈ సందర్భంగా నందలూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత మాట్లాడుతూ, షేక్ మహమ్మద్ షఫీ ఉల్లా పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తూ ఉండడం, ఇక్కడి తోటి ఉపాధ్యాయులందరూ మరియు విద్యార్థులందరూ చేసుకున్న అదృష్టమని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే షేక్ మహమ్మద్ షఫీ ఉల్లా ని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి, షేక్ మహమ్మద్ షఫీ ఉల్లా కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు,లింగ సమానత్వంపై అవగాహన

### - హాజరైన మదనపల్లె సీడీపీఓ నాగవేణి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సంకల్ప కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని హెూప్ హైస్కూల్ నందు ఎనిమిది,తొమ్మిది,పదవ తరగతి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ నాగవేణి మాట్లాడుతూ బాలల హక్కులు,లింగ సమానత్వము,మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ,పునరుత్పత్తి ఆరోగ్యం,పోషణ రుతుక్రమ పరిశుభ్రతపై బాలికల అవగాహన పెంచు కోవాలన్నారు.విపత్కర పరిస్థితుల్లో బాలికలు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు.క్రమశిక్షణతో చదివఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారుపాఠశాల ప్రధానోపాధ్యాయులు,సెక్టార్ సూపర్వైజర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫి-4 విధానంపై అపోహలు సృష్టించడం సమంజసం కాదు

- పి-4 విధానంతో వైద్యవిద్య,వైద్య సౌకర్యాలు మెరుగు
- ఎమ్మెల్యే జహాని రాజీనామా చేయాలని కోరడం హాస్యాస్పదం
- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే పిపిపి పద్ధతిలో మదనపల్లిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ స్పష్టం చేశారు.శనివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి మెడికల్ కళాశాల విషయంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని బియస్పి రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కోరడం హాస్యాస్పదమన్నారు.అలాగే ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.గతంలో ఎన్డిఏ ప్రభుత్వం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క మెడికల్ కళాశాలని ఏర్పాటు చేయాలనీ ఇందులో కేంద్రం 60 శాతం,రాష్ట్రం 40 శాతం వాటాతో పాలసీ తెస్తే,రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం చెందడమే కాకుండా,కేంద్రం ఇచ్చిన నిధులతో అరాకొర భవనాలు నిర్మించి,మౌలికసదుపా యాలు సిబ్బందిని నియామకాలు చేయలేకపోయిం దన్నారు.దీంతో కాకినాడలో రెండవ ఏడాది తరగతులు అద్దె భవనాల్లో నిర్వహించే దుస్థితి వచ్చిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు తెస్తే వాటిలో కేవలం ఐదు కళాశాలకు మాత్రమే అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్నికల ముందు వైసిపీ అధినేత జగన్ మెడికల్ కళాశాలల పేరుతో డ్రామా ఆడారన్నారు.అదే తెలంగాణ ప్రభుత్వం అప్పట్లో విజయవంతంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకొందన్నారు.జులై 15న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సరైన భవనాలు,వసతి సౌకర్యాలు లేవని నిరకరించిందని పేర్కొన్నారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వంవచ్చినతర్వాతరాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెటులో వున్నా,పబ్లిక్,ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని గుర్తుచేశారు. కేంద్రంలో ఎన్డిఏలో రాష్ట్రంలో కుటమి ప్రభుత్వంలో పిపిపి పద్దతిలో మెడికల్ కళాశాలల



ఏర్పాటు చేయడం వలన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే మదనపల్లెలో వంద పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వున్నా మెరుగైన వైద్యం కావాలంటే తిరుపతి,బెంగుళూరు,చెన్నై వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోందని,ఈ పరిస్థితిలో మెడికల్ కళాశాల సేవలుఅందుబాటులోకివస్తేఇక్కడేవైద్యంపొందే అవకాశం కలుగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందని,ప్రజలు మెడికల్ కళాశాలల విషయంలో అపోహలు విడాలని కోరారు.ప్రతిపక్షాలు పోరాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేదని హితవు పలికారు.కాగా మదనపల్లి వైసీపీ ఇం చార్జి నిస్సార్ అహమ్మద్ 60 శాతం వికలత్వం ఉన్నవారికి పెన్షన్లు తొలగిస్తున్నారనిచేసినఆరోపణలు అర్థరహిత మన్నారు.ఎక్కడైన పెన్షన్లు కోతపెట్టి ఉంటే నిరూపించా లని కోరారు. యూరియా రష్యా,ఉక్రెయిన్ యుద్ధం కారణంగా సరఫరా తగ్గిందని,ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని అందించే విధంగా కృషి చేసిందన్నారు.సంక్షేమ పథకాలు అమల్లో చంద్రబాబుతో ఎవరు పోటీ పడలేరన్నారు.టిడిపి రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ, నాగమణి, ప్రమీలలు మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం,నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేని రాజీనామా చేయాలని కోరడంలో అర్థం లేదన్నారు.ప్రజలు ఓట్లు వేస్తే షాజహాన్ బాషా ఎమ్మెల్యేఅయ్యారని,ఇప్పటికైనాబురదచల్లడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్ర మంలో టిడిపి రాజంపేటపార్లమెంట్మహిళా కార్యదర్శి విజయమ్మ,రాచవేటి వారిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, ఉషారాణి, నాగమణి,ప్రమీలమ్మ,రాటకొండభారతి,భువనేశ్వర్ రెడ్డి, గండికోటగణేష్‌బాబు,విద్యాసాగర్‌తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి రైతుల పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శనివారం చిట్వేలి మండలంలోని బొప్పాయి రైతుల పంట పొలాలను ప్రత్యక్షంగా సందర్శించారు. మండలంలోని ప్రభాకర్ రెడ్డి అనే రైతు సుమారు 35 ఎకరాల్లో, శివరాం రెడ్డి అనే రైతు 10 ఎకరాల్లో బొప్పాయి పంటను సాగు చేసిన పొలాలను పరిశీలించారు. వారి పొలాల్లో పంట పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, ఎన్ని క్రాప్‌లు వస్తాయి? ఒక్కో క్రాప్‌కు ఎంత దిగుబడి వస్తుంది? అనే అంశాలపై రైతులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఢిల్లీ మార్కెట్‌లో బొప్పాయి కిలో ధర రూ. 40గా ఉంటే, రైతులకు కేవలం రూ. 5 మాత్రమే ఎందుకు చెల్లిస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. రైతులకు సరైన ధర అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చిట్వేలి, పెనుగులూరు మండలాల్లోని ప్రతి రైతును మానిటర్ చేయాలని, వారి పంట పరిస్థితిని, మార్కెట్‌లో విక్రయ స్థితిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సమాచారం సరైన సమయంలో చేరేలా విహెచ్‌ఎలు, విఆర్‌ఓలు వంటి గ్రామస్థాయి అధికారులను బొప్పాయి రైతులకు అనుసంధానం చేయాలని, ప్రతి రైతును పర్యవేక్షించేలా వ్యవస్థను ఏర్పాటుచేయాలనిఉద్యానశాఖ అధికారి సుభాషిణిని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. రైతులకు మార్కెట్ పరిస్థితులు, ధరలపై సరైన అవగాహన కల్పించడం ద్వారా వారికి న్యాయమైన గిట్టుబాటు ధర లభించేలా సమగ్రంగా పనిచేయాలని సూచించారు. బొప్పాయి రైతులకు మార్కెట్‌లో సరైన ధర లభించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంగా పనిచేస్తుందని, అవసరమైన సమాచారం అందించేందుకు గ్రామస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా, సరైన మార్కెట్ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని ఆయన హామీ ఇచ్చారు.



# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర క్రియాశీలకం

– బాలికల జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవం – హాజరైన ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరము కృషిచేస్తారని విద్యార్థులను సొంత బిడ్డల్లాగా చూసుకొని,ఎక్కువ సమయం కళాశాలలోనే గడుపుతారని కళాశాలను తన రెండవ వసతి గృహంగా మార్చుకొని పిల్లలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అధ్యాపకుడు ఒక కొవ్వొత్తిలా కరుగుతూ విద్యార్థులకు వెలుతురు అనే జ్ఞానాన్ని ప్రసాదిస్తాడని వివరించాడు. విద్యార్థులకు గురువు యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ గురువు అనగా చీకటిని తొలగించే వెలుతురును ప్రసాదించే వ్యక్తి అని మన భారత దేశం సనాతన గురుకులాల గురించి వివరిం చాడు. నేడు మన దేశం ప్రపంచానికే గురువుగా అవతరించిందని తెలియజేశారు అదేవిధంగా సెప్టెంబర్ 5,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ బాల్యము, విద్యాభ్యాసము వారు అలంకరించిన పదవులు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలువురు అధ్యాపకులు ప్రసంగిస్తూ కళాశాలఅధ్యాపకుల గురించి వారు తీసుకునే బాధ్యతలు,బోధన గురించి ఎంతో గొప్పగా కొనియాడారు. అనంతరం విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యా పకులకు అందరికీ ఈ సందర్భంగా సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోకళాశాలఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌సేగురెడ్డెప్పరెడ్డి,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ తాళంబేడుసాయిశంకర్‌రెడ్డి,శ్రీదేవి,రమణ, మాలతి మురళీధర్ రెడ్డి,అధ్యాపకేతర సిబ్బంది జ్ఞానశేఖర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి కానిస్టేబుల్ దీప్లా నాయక్ కుర్చీలు విస్తరణ



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం మాచి రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ చిన్నబిడికిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన బంగారు నగలు గత కొంతకాల క్రితం చోరీకి అయిన విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే చోరీ గురి అయిన కేసు విష యంలో సకాలంలో స్పందించి శ్రీ వెంకటేశ్వర స్వామి నగలను అపహరించిన దొంగలను పట్టుకుని కేసు చేదించిన కానిస్టేబుల్ దీప్లా నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించే సమయంలో ఆలయంలో కుర్చీలు లేని విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ దీప్లా నాయక్ 50 కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి కనిస్టేబుల్ దీప్లా నాయక్ కు ఎల్లవేళల అష్టైశ్వర్యాలు ఆర్య ఆరోగ్యాలతో ఉండాలని అలాగే వారి కుటుంబ సభ్యులు కూడా సుఖశాంతులతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థించారు



# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గం

విద్యార్థి నాయకుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి



**నందలూరు మేజర్ న్యూస్:** ప్రజాధనంతో అప్పటి సీఎం జగన్ నిర్మించిన మెడికల్ కళాశాలలను కార్పోరేట్ దాహానికి తాకట్టు పెట్టడం ఏంటి అని జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు పల్లె గ్రీష్మంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. జనహితమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్‌కళాశాల ఉండాలన్న దృష్టితో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సాహసోపేత నిర్ణయంతో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఇందులో ఇప్పటికే 7 కళాశాలలకు ఎంసీఐ అనుమతులు లభించగా, మిగిలిన 10 కళాశాలలలో పులివెందుల తదితర కళాశాలలకు ఎంసిఐ అను మతులు ఇస్తే కూటమి ప్రభుత్వం స్వయంగా వాటిని తోసిపుచ్చి, ఆ సదవకాశాన్ని వినియోగించు కోకుం డా వద్దు అని చెప్పి లేఖ రాసి, ప్రయివేటు పరం చేయాలన్న నిర్ణయం తీసుకోవడం వెనుక వాణిజ్యపు లాభం, కమిషన్ల కోరిక తప్ప ప్రజలపై బాధ్యత అనే భావన లేదని దుయ్యబట్టారు. ఒక మెడికల్ కళాశాల నుంచి రూ 500 కోట్ల నుంచి రూ 1000 కోట్ల వరకు కమీషన్లు తీసుకునేటటువంటి ప్రక్రియలో భాగంగానే డబ్బు ఆశతోనే ప్రయివేట్ పరం చేయడం దుర్మార్గమన్నారు. వేలాది పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు ఊరించడమేనన్నారు. వైద్యం కోసం, వైద్య విద్య కోసం ఏర్పాటైనప్రభుత్వమెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు ప్రస్తుత ప్రభుత్వం తక్షణమేవెనక్కితగ్గాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని మార్చుకోకపోతే. ప్రజలే మార్చే పరిస్థితి వస్తుందని పల్లె గ్రీష్మంత్ రెడ్డి హెచ్చరించారు.

# మంత్రి సత్య కుమార్‌కి ఘన స్వాగతం పలికిన చమర్తి మహేష్ రాజు



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగోతు రమేష్ నాయుడు అభినందన సభకు హాజరై మదనపల్లి కి వెళ్తున్న రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు బిజెపి నాయకుడు చమర్తి మహేష్ రాజు పీజీ రాచ పల్లి వద్ద ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో ఆయనను సత్కరించి, మా ప్రాంతానికి చెందిన నాగోతు రమేష్ నాయుడుకిరాష్ట్రప్రధానకార్యదర్శిగా అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందని ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, నాగోతు రమేష్ నాయుడు, మంత్రి సత్య కుమార్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి యువనాయకత్వానికి పెద్దపీట వేస్తున్న అధిష్టానం సూచనల మేరకు ఎల్లప్పుడూ పనిచేస్తామని, యువ రక్తంతో దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా మారుతుందని, నరేంద్ర మోడీ ఆశీస్సులు, పరిపాలన, దేశం మీద ఉన్న ప్రేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరి నరా నరాల జీర్ణించుకుపోతున్నాయని, బిజెపి ప్రపంచంలోనే శక్తివంతమైన పార్టీగా తయారవుతుందంటే అందుకు కారణం పార్టీలో ఉన్న యువ రక్తమని, రాజంపేట ప్రాంతానికి చెందిన నాగోతు రమేష్ నాయుడుకు సముచిత స్థానం కల్పించికష్టపడిపార్టీలో పని చేసే ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తకి సముచిత స్థానంఉంటుందని , అది ఒక్క బీజేపీ పార్టీకే సాధ్యమని నిరూపించారన్నారు. అన్నమయ్యజిల్లాలోకూడాబిజెపిబలోపేతానికిప్రతినాయకుడు కార్యకర్త చేయాలని,అధిష్టానంఆశీస్సులతో, జిల్లా నాయకుల అండదండలతో గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని మహేష్ రాజు తెలియజేశారు. కార్యక్రమంలోబిజెపిమండలఅధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మంత్రికి, రమేష్ నాయుడుకు ఘన స్వాగతం పలికిన ఉద్దండప్ప లక్ష్మీనారాయణ



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగోతు రమేష్ నాయుడు ఎన్నికైన సందర్భంగా అభినంద సభకు విచ్చేయుచున్న మంత్రి సత్య కుమార్ కు, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు రాజంపేట మండలం వెంకట రాజంపేట గ్రామం వద్ద ఉద్దండపు లక్ష్మీనారాయణ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం వద్ద వీర మహిళలతో మంగళ హారతులు ఇప్పించి గజమాలతో స్వాగతం పలికారు . అనంతరం లక్ష్మీనారాయణ ఆహ్వానం మేరకు మంత్రి సత్య కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు ఉద్దండపు లక్ష్మీనారాయణ గృహానికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించారు. కాసేపు ముచ్చటించి గ్రామంలోని సమస్యలను ఆర్ఓ ప్లాంట్, వాటర్ ట్యాంక్ సమస్యలను ఉద్దండపు లక్ష్మీనారాయణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు విన్న మంత్రి సత్య కుమార్, రమేష్ నాయుడు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మంత్రి పర్యటనలో ముందస్తు పార్టీ నాయకుల అరెస్ట్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాజంపేట పర్యటనలో భాగంగా రేణిగుంట నుంచి రాజంపేటకు వస్తున్న సందర్భంగా ముందస్తు అరెస్టులు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ, సిపిఎంఎల్ ఈ పార్టీల వారిని అరెస్టు చేయడం జరిగినది. సిపిఎం జిల్లా సమితి సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్ శాంతయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు సిగి చిన్నయ్య సిపిఐ పార్టీ రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ను అరెస్ట్ చేయడం జరిగినది.



# మదనపల్లితో తనకు విడదీయరాని అనుబంధం

- ప్రొద్దుటూరు,మదనపల్లి, ధర్మవరం పట్టణాలు మూడు కళ్లు
- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు
- శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంతో తనకు 30 సంవత్సరాల విడదీయరాని అనుబంధం ఉందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి,బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.శనివారం రాత్రి మదనపల్లి పట్టణం,శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో బిజెపి నాయకులు,తన ఆత్మీయులు, స్నేహితులు ఎంతో ఘనంగా సత్య అన్నతో ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మదనపల్లి అన్నమయ్య సర్కిల్ నందు మంత్రి సత్య కుమార్ కు ఘనస్వాగతం పలికారు.బిజెపి నాయకులు,కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు.శ్రీకృష్ణ కళ్యాణ మండపం వరకు ఊరేగింపుగా వచ్చారు.అక్కడ జరిగిన ఆత్మీయ సమావేశంలో సత్య కుమార్ మాట్లాడుతూ తనకు జీవిత పాఠాలు నేర్పిన గడ్డ మదనపల్లి అన్నారు.నేను ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ఈ ప్రాంతంలో నేర్చుకున్న విద్య,ఆప్యాయత, అనురాగాలే కారణమన్నారు.ఈ గాలి,ఈనేల,తిన్నతిండి ఎప్పటికీ గుర్తు ఉంటుందన్నారు.మంత్రి అయిన తర్వాత మదనపల్లికు రెండుసార్లు రావాల్సి ఉన్న అనుకోని పరిస్థితుల వల్ల రాలేకపోయినట్లు తెలిపారు.మదనపల్లిలో పాలిటెక్నిక్ చదివేటప్పుడు ఇక్కడున్న ప్రతి వీధి,గల్లి, బస్టాండులో తిరిగాను.ఆత్మీయ స్నేహితులతో తిరుగుతూ ఎదిగాను.స్నేహం అంటే ఏమిటో తెలుసుకున్నాను.ఒకప్పుడు మదనపల్లిలో నక్సలైట్ల ప్రభావం ఉండేదని,ఒక విద్యార్థి నాయకుడిగా ఎదిరించినట్లు గుర్తు చేశారు.తన రాజకీయ జీవితం పునాది పడింది మదనపల్లి అని,ఈ ప్రాంత రుణం తీర్చుకుంటానని మంత్రి సత్య కుమార్ తెలిపారు.బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి నుండి రాజకీయ పాఠాలు నేర్చుకున్నానని,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ద్వారా జాతీయ నేతగా ఎదిగానని చెప్పారు.ఈ ఇద్దరి వ్యక్తులను భగవంతునితో సమానంగా భావిస్తున్నట్లు తెలియజేశారు.బిజెపిలో చిన్నస్థాయి పదవి కూడా లేని నాకు ఒకేసారి జాతీయ కార్యదర్శిగా నియమించారన్నారు. ఉత్తరప్రదేశ్,కర్ణాటక, అండమాన్ నికోబార్,మహారాష్ట్ర ఎన్నికల ఇన్చార్జిగా కీలక బాధ్యతలు అప్పగించారన్నారు. ఇలా బిజెపిలో జాతియ నాయకుడిగా ఎదిగిన తాను ధర్మవరం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచానని,ఇప్పుడు రాష్ట్ర వైద్యశాఖ మంత్రిగా పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చారు.ఒకపక్క మంత్రిగా, మరోపక్క బిజెపి కోసం పనిచేస్తున్నట్లు వెల్లడించారు.ప్రొద్దుటూరులో పుట్టానని, మదనపల్లిలో చదివిన తనను ధర్మవరం ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని పేర్కొన్నారు.అందుకే ఒక కన్ను ప్రొద్దుటూరు,మరో కన్ను మదనపల్లి,మనోనేత్రంగా ధర్మవరంను భావిస్తున్నట్లు చెప్పారు.తన తండ్రి లారీ డ్రైవర్ అని,తల్లి ఒక గృహిణిగా నా ఎదుగుదలకు ప్రోత్సహించారని తెలిపారు.చాలా నిరుపేద కుటుంబంలో పుట్టిన నేను బతికేందుకు చిన్న ఉద్యోగం చాలు అనుకున్నానని, కానీ భగవం తుడు ఈ స్థాయికి తీసుకొచ్చారని చెప్పారు.నేను ఎంత స్థాయిలో ఉన్నప్పటికీ ప్రతిరోజు మదనపల్లిను స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం పరంగా దూసుకుపోతున్నట్లు మంత్రి తెలియజేశారు. అనంతరం మంత్రికి బిజెపి నాయకులు,కార్యకర్తలు,స్నేహితులు ఘన సన్మానం చేశారు. మదనపల్లిను జిల్లా కేంద్రం చేయాలని,మెడికల్ కళాశాలను కొనసాగించాలని, మదనపల్లికు రింగురోడ్డు కావాలని,టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కావాలని విన్నవించారు.ఈ సన్మాన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,కేంద్ర బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,డాక్టర్ ఎన్.సేతు,టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి,సీడ్స్ మల్లికార్జున నాయుడు,టౌన్ బ్యాక్ చైర్మన్ విద్యాసాగర్,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్రబాబు,20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్,బిజెపి నాయకులు గుత్త హరికృష్ణ,గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి,పులి నరేంద్ర రెడ్డి,ఎల్లంపల్లి ప్రశాంత్,భగవాన్,మఠం కిరణ్ కుమార్,జర్మనీ రాజు,వెంకట రమణారెడ్డి పిల్ల స్వామి నాయక్,ఓసూరి కిరణ్ కుమార్,పొత్తూరిశ్రీకాంత్,ఏబీవీపీవిజయ్‌కుమార్,జోళపాళ్యం దేవేంద్ర,ఆంజనేయ ప్రసాద్, భువనేశ్వరి సత్య,శ్రీకాంత్,కోసూరి భవాని,పాల్గొన్నారు.

## అమెరికా టారిఫ్ పెంపుకు వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో వామపక్షలు ఆధ్వర్యంలో డాక్టర్‌బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా సమితి సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎన్ శాంతయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండు గోల మణి సిపిఐ ఎంఎల్ జిల్లా సమితి సభ్యులు సిగి చెన్నయ్య హాజరైనసందర్భంగావారు మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడింది. ఆక్వా, టెక్స్టైల్స్,గార్మెంట్స్‌వంటిఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయి. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40 శాతంఎగుమతులుఆంధ్రప్రదేశ్‌నుండి అవుతున్నాయని అన్నారు.ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల



రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కు కున్నారు. అలాగే గార్మెంట్స్,టెక్స్టైల్స్‌రంగాల్లోఅనకాపల్లి, శ్రీసత్య సాయి, గుంటూరు, పల్నాడు వంటి జిల్లాల్లోని ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోంది. ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులు కావడం గమనార్హం. మన ఎగు మతులపై సుంకం పెంచిమరోవైపుఅమెరికానుండివ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని అన్నారు.రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతున్నది.అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతోఎన్నోఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయి అన్నారు. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా ఉంది.ఇన్ని విధాలుగా ట్రంప్‌సర్కారుభారతప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదు అని అన్నారు. ట్రంప్ తో సహా అమెరికా పెత్తందార్లు మనదేశాన్ని అవమానపరుస్తూ ప్రకటనలు చేస్తున్నా గాని మోడీ ప్రభుత్వంకిమ్మనడంలేదు.మన దేశ ప్రయో జనాలు కాపాడేందుకు,సార్వభౌమత్వపరిరక్షణకొరకు కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలునిలబడాలని వామపక్ష పార్టీలు డిమాండ్‌చేస్తున్నాం .ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్. మండలసహాయకార్యదర్శిగంగపూర్ తేజ్ కుమార్. సిపిఎం నాయకులు యానాదయ్య. హరి. వామపక్షనాయకులందరూభారీగా పాల్గొన్నారు.